# మన్మోహన్‌సింగ్ జీవితం అన్ని తరాలకు ఒక స్ఫూర్తి

-మొదటిపేజీ తరువాయి

దేశ ప్రధానిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు గొప్పవని అభివర్ణించారు. రాష్ట్ర ఆర్థిక రంగానికి గుండెకాయలాంటి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో భారత మాజీ ప్రధాని విగ్రహం ఏర్పాటు చేశామని తెలిపారు. తరతరాలకు దార్శనికుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని వివరించారు. ఆయన తన విజ్ఞానాన్ని పూర్తిగా దేశానికే అంకితం చేశారంటూ భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పై ఈ సందర్భంగా సీఎం రేవంత్ ప్రశంసలు జల్లు కురిపించారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన సరళీకృత విధానాలు తెచ్చారని గుర్తు చేశారు. భారత్‌ను సంక్షోభం నుంచి దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ గట్టెక్కించారని చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టింది మన్మోహన్ సింగ్ అని చెప్పారు. ఆయన తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలన్నీ పేదలకు మేలు చేసేవేనని పేర్కొన్నారు. నాడు తెలంగాణ బిల్లుపై ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతకం చేశారని అన్నారు.



### వారి పేర్లు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయి

మన్మోహన్‌సింగ్ జీవితం జెన్‌జీ సహా అన్ని తరాలకు ఒక స్ఫూర్తి అని సీఎం తెలిపారు. మారుమూల గ్రామం నుంచి ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ వరకు మన్మోహన్‌సింగ్ విద్యాభ్యాసం సాగిందని, తన చదువు, విజ్ఞానం అంతా దేశానికే ఉపయోగపడాలని భావించి భారత్‌కు తిరిగివచ్చారని గుర్తు చేశారు. మన్మోహన్‌సింగ్, పీవీ నర్సింహారావు ఆలోచనల ఫలితమే సరళీకృత ఆర్థిక విధానమని, ఆనాడు ఇద్దరూ కలిసి తీసుకున్న నిర్ణయాలే ఇవాళ దేశాన్ని పటిష్ఠంగా నిలబెట్టాయని, ఇలాంటి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లు ఏర్పడ్డాయని కొనియాడారు.

దేశం విషయానికి వస్తే నెహ్రూ- సర్దార్ వల్లాభాయ్ పటేల్ జోడీ శాశ్వతంగా నిలిచిపోతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ విషయంలో మన్మోహన్‌సింగ్, సోనియాగాంధీ పేర్లు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని, ఆర్థికంగానే కాదని రాజకీయంగా కూడా దేశం కొన్నాళ్లు సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని, దేశం రాజకీయ సంక్షోభంలో ఉన్నప్పుడు మన్మోహన్‌సింగ్ దేశ పగ్గాలు చేపట్టారని వెల్లడించారు.

ఎకనామిక్ ఫైటర్ మన్మోహన్‌సింగ్

మన్మోహన్‌సింగ్ సరళీకృత ఆర్థికవిధానాల వల్లే ఇలాంటి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లు ఏర్పడ్డాయన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ దేశం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టారని కొనియాడారు. మన్మోహన్‌సింగ్ ఆర్థిక పరిజ్ఞానం తెలిసి పీవీ నర్సింహారావు బాధ్యతలు ఇచ్చారని, మన్మోహన్‌సింగ్‌ను ఎకనమిక్స్ టైమ్స్ ఎకనమిక్ ఫైటర్‌గా వర్ణించిందని గుర్తు చేశారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 104 నియోజకవర్గాల్లో పావు వంతు ఓట్లు గల్లంతు




**వరంగల్ :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్క ఓటు అత్యంత విలువైనది. దేశ భవిష్యత్తును, నాయకుల గెలుపోటములను నిర్ణయించేది ఓటు హక్కే. అయితే ఇటీవల తెలంగాణలో ఓట్ల గల్లంతు అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సంఘం ఓటరు జాబితాలో సమూల ప్రక్షాళన కోసం సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం రాష్ట్రంలోని మెజారిటీ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా నుంచి పెద్ద ఎత్తున పేర్లు మాయమవడం ఎన్నికల ప్రక్రియపై అనేక సందేహాలను రేకెత్తిస్తోంది.తెలంగాణలోని దాదాపు 104 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గత ఎన్నికలతో పోలిస్తే? ప్రతి నాలుగు ఓట్లలో ఒక ఓటు గల్లంతయ్యే ప్రమాదం కనిపిస్తోంది. గైర్హాజరు, శాశ్వతంగా నివాసం మార్చిన వారు, మరణించిన వారు, ఒకటికి మించి ఓట్లు ఉన్నవారు? అనే నిబంధనల కింద ఈ పేర్లను గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ తొలగింపు ప్రక్రియలో కేవలం సాంకేతిక లోపాలు మాత్రమే కాకుండా, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే అధికారుల తీరుపై కూడా విమర్శలు వస్తున్నాయి. మరణించిన వారిగా చూపిన కేసుల్లో అత్యధిక శాతం మంది ఇతర కారణాల వల్ల తొలగించబడినవారే కావడం గమనార్హం.ఈ ఓట్ల గల్లంతు జాబితాలో మహిళల పేర్లు గణనీయంగా ఉండటం మరో కీలక పరిణామం. తొలగించబడిన ఓట్లలో సగానికి పైగా మహిళలవే ఉండగా, వారిలోనూ వివాహం తర్వాత నివాసాలు మారిన వారు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. అలాగే, వివిధ వయసుల వారూ ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా యువత ఉన్నత చదువుల నిమిత్తం లేదా ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడంతో వారి పేర్లు జాబితా నుంచి తొలగిపోతున్నాయి.మరోవైపు మైనారిటీ ఓటర్ల తొలగింపు అంశం కూడా రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. కొన్ని నియోజకవర్గాల్లో జనాభా నిష్పత్తితో పోలిస్తే, ఆ వర్గానికి చెందిన పేర్లు తొలగింపు జాబితాలో కొద్దిగా ఎక్కువగా ఉండటం గమనించదగ్గ విషయం. అయితే, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం మతం ఆధారంగా ఓటర్ల జాబితా తయారీ జరగదని, కేవలం పేర్ల ఆధారంగానే అంచనా వేస్తారని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.కొన్ని నిర్దిష్ట పోలింగ్ బూత్‌లలో అత్యధిక సంఖ్యలో ఓట్లు తొలగించబడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. రంగారెడ్డి జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో వేల సంఖ్యలో ఓట్లు అన్ ట్రేసబుల్ గా గుర్తించారు. క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ తిరిగి సరైన విచారణ జరపకపోవడం, లేదా ఓటర్లు అందుబాటులో లేనప్పుడు సరైన సమాచారం సేకరించకుండానే ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం దీనికి ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారుఓటరు జాబితా రూపకల్పన అనేది నిరంతరం జరిగే ప్రక్రియ. కానీ, ఈ తరహా భారీ ఎత్తున ఓట్ల గల్లంతు ప్రజల ఓటు హక్కును కాలరాసే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్య బద్ధమైన ఎన్నికల్లో ప్రతి అర్హులైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనను మరింత పకడ్బందీగా చేయాలి. పొరపాట్లకు తావు లేకుండా బూత్ స్థాయి అధికారులకు సరైన శిక్షణ ఇవ్వడం, ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనప్పుడు వారికి తగిన సమాచారం అందించడం వంటి చర్యలు చేపట్టాలి. అప్పుడే ప్రజలకు ఎన్నికల వ్యవస్థపై నమ్మకం బలపడుతుంది, ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిఢవిల్లుతుంది.

# సునీల్ బన్సాల్ ఫిర్ ఆగయా...



**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీ రాజకీయాల్లో అధిష్టానం కీలక అడుగు వేసింది. రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా సీనియర్ వ్యూహకర్త సునీల్ బన్సల్‌నే మళ్లీ నియమిస్తూ, ఆయనకు సహకారంగా ఇద్దరు సహ ఇన్‌ఛార్జులను కూడా రంగాంలోకి దించింది. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో ఏకంగా 8 పార్లమెంట్ స్థానాలను గెలుచుకోవడమే కాకుండా, దాదాపు 35 శాతానికి పైగా ఓట్ షేర్ సాధించి కమలదళం చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఈ గెలుపు ఇచ్చిన ఊపుతో, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్‌కు ఏకైక ప్రత్యామ్నాయం తామేనన్న భావనను ప్రజల్లో బలంగా నాటడమే ప్రాథమిక లక్ష్యంగా బన్సల్ నాయకత్వంలో కొత్త టీమ్ రంగంలోకి దిగుతోంది.ప్రస్తుతం తెలంగాణ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. దశాబ్ద కాలం పాటు రాష్ట్రాన్ని ఏలిన ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ వరుస పరాజయాలు, నాయకుల వలసలు, అంతర్గత సంక్షోభంతో తీవ్రంగా కొట్టుమిట్టాడుతోంది. క్షేత్రస్థాయిలో ఉన్న సొంత కేడర్‌ను కాపాడుకునేందుకు ఆ పార్టీ గులాబీ అధినేతలు ఆపసోపాలు పడుతున్నారు. ఈ రాజకీయ శూన్యతను పూర్తిగా వాడుకుని, బీఆర్ఎస్ ఆక్రమించి ఉన్న ద్వితీయ స్థానాన్ని తమ వశం చేసుకోవడం బన్సల్ టీమ్ ముందున్న అత్యంత ప్రధానమైన టాస్క్. తెలంగాణలో రాజకీయ పోరును ఇకపై కాంగ్రెస్ లబ బీజేపీ గా మార్చడమే వారి అసలైన వ్యూహం. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రంలో బీజేపీని అట్టడుగు స్థాయి నుంచి విజయతీరాలకు చేర్చడంలో సునీల్ బన్సల్ పాత్ర అత్యంత కీలకం. బూత్ స్థాయి నెట్‌వర్క్ నిర్వహణలో మరియు ఆర్గానైజేషనల్ ప్లానింగ్‌లో ఆయన దిట్ట. గ్రౌండ్ లెవల్ పట్టును పెంచేందుకు ఆయన సమగ్ర కార్యాచరణను సిద్ధం చేయాల్సి ఉంది. స్థానిక సంస్థల్లో బీజేపీ జెండా ఎగురవేస్తేనే, రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీకి గ్రామీణ ప్రాంతాల్లో బలమైన పునాది ఏర్పడుతుందని కమలనాథులు భావిస్తున్నారు.అయితే బన్సల్ ముందున్న బాట అంత సులువేమీ కాదు. పార్లమెంట్ ఎన్నికల నాటి ప్రధాని మోదీ హవా, స్థానిక ఎన్నికలు లేదా అసెంబ్లీ పోరులో ఒకేలా పనిచేయదు. పైగా క్షేత్రస్థాయిలో బీజేపీకి బలమైన క్లస్టర్ నాయకత్వం ఉన్నప్పటికీ, వివిధ జిల్లాల్లో పార్టీ విభేదాలు, ముఠా తత్వాలు ఇంకా సవాలుగానే ఉన్నాయి. సీనియర్లు, కొత్తగా చేరిన నేతల మధ్య సమన్వయం కుదర్చడం, పార్టీ ఐక్యతను చాటడం బన్సల్ ఇద్దరు సహ ఇన్‌ఛార్జులతో కలిసి అధిగమించాల్సిన అతిపెద్ద పరిమితి. బీజేపీకి రాబోయే ఒక సంవత్సరం అత్యంత కీలకమైన టైమ్ విండో. వచ్చే ఏడాది కాలంలో పార్టీ తన శ్రేణులను ఏకీకృతం చేసి, నిరసనలతో ప్రజల్లో ఉంటూ పుంజుకోకపోతే, తెలంగాణ రేసులో నిలవడం కష్టమవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే హామీలు, పాలనా విధానాలను గట్టిగా ప్రశ్నిస్తూనే, బీఆర్ఎస్ స్పేస్‌ను సొంతం చేసుకోగలిగితేనే బీజేపీకి భవిష్యత్తు ఉంటుంది. లేనిపక్షంలో మళ్లీ ప్రాంతీయ సమీకరణాలు పుంజుకునే అవకాశం ఉంటుంది.బీఆర్ఎస్ పని అయిపోయిందని, కాంగ్రెస్‌కు డైరెక్ట్ టార్గెట్ బీజేపీనే అని బీజేపీ కేడర్ ట్రెండ్ చేస్తుంటే, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వేరు, లోకల్ బాడీ ఎన్నికల ఫలితాలు వేరని ప్రత్యర్థి పార్టీలు కౌంటర్ ఇస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ, సునీల్ బన్సల్ రీ-ఎంట్రీతో తెలంగాణ బీజేపీకి సరికొత్త పొలిటికల్ బూస్టర్ డోస్ లభించిందనడంలో సందేహం లేదు. కానీ బీజేపీ నాయకులు ఎంత మేర ఉపయోగించుకుంటారన్నదే కీలకం.

## బీజేపీకి అవసరమైన చోటే ఓట్ల చోరీ

-మొదటిపేజీ తరువాయి

జరుగుతోందని ఆరోపించిన ఆయన.. తన ఓటును కూడా తొలగించే కుట్ర జరిగిందని అన్నారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసనలు చేపడతామని ప్రకటించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటకలో కాంగ్రెస్‌కు మెజారిటీ వస్తుంటే.. ఇతర రాష్ట్రాల్లో అదే పరిస్థితి ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. ఒకే ప్రజలు ఓట్లు వేస్తున్నప్పుడు ఫలితాల్లో ఇంత వ్యత్యాసం ఎలా వస్తుందని ప్రశ్నిస్తూ.. బీజేపీ ఏ రాష్ట్రంలో గెలవాలనుకుంటే అక్కడే గెలుస్తోందన్న అనుమానాలు వ్యక్తం చేశారు. సర్ ప్రక్రియలో ఓట్ల తొలగింపు జరుగుతోందన్నది వాస్తవమని ఆయన ఆరోపించారు. అయితే దీనిని యాంత్రికంగా రుజువు చేయలేకపోవచ్చని అన్నారు. సర్‌పై యువతలో ఆందోళన ఉందని, అందుకే జెన్‌జీ తరహా నిరసనలు రోడ్లపైకి వస్తున్నాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ కాంగ్రెస్ గతంలోనూ సర్ ప్రక్రియలో 2002 ఓటర్ల జాబితాతో లింక్ చేసే నిబంధనపై అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆయన ఒక రాజకీయ పార్టీకి మారాడన్న కారణంగానే సమస్య వస్తోందని ఆరోపించారు. సీఈసీ వ్యవహారంపై కాంగ్రెస్ ఇప్పటికే దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో తెలంగాణలోనూ ఈ ఆందోళనలను చేపట్టనున్నట్టు తెలిపారు. తనకు పదిసార్లు ఓటు వేసిన నిజామాబాద్‌లోనే తన ఓటును తొలగించేందుకు కుట్ర చేశారని ఆరోపించారు. కుట్రపూరితంగా నోటీసులు ఇచ్చారని అన్నారు. లౌకికవాదుల ఓట్లను తొలగించే ప్రక్రియ జరుగుతోందని ఆరోపించారు. రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే కలిసి సీఈసీపై అవిశ్వాస తీర్మానానికి మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు రంగం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

డిజైన్లను ఖరారు చేశాం.అక్టోబర్ 5న సీడబ్ల్యూసీ సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ముందుకు డిజైన్లు తీసుకెళ్తాం. పుణేలోని సీడబ్ల్యూపీఆర్ఎస్‌లో డిజైన్లపై శాస్త్రీయ నమూనా పరీక్షలు నిర్వహిస్తాం. ఎన్‌డీఎస్‌ఏ అభ్యంతరాలు, నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకున్నాం. గ్రౌటింగ్ ద్వారా మూడు బ్యారేజీల పునాదుల బలోపేతం చేస్తాం. స్టిల్లింగ్ బేసిన్ల పొడిగింపు, కొత్త కట్-ఆఫ్ వాల్స్ నిర్మాణం చేపడతాం. పునాదుల స్థిరత్వం, నీటి చొరబాటు నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. సాంకేతిక అనుమతులు రాగానే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం. పునరుద్ధరణ పనుల వ్యయ అంచనాలను సిద్ధం చేస్తున్నాం. బ్యారేజీల పునరుద్ధరణకు సంబంధించిన డిజైన్లను అక్టోబర్ 5న కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) సాంకేతిక పర్యవేక్షణ కమిటీకి సమర్పించనున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్రం నుంచి అవసరమైన సాంకేతిక అనుమతులు లభించిన వెంటనే పనులు మొదలుపెడతామని స్పష్టం చేశారు. 2027 వర్షాకాలం నాటికి ఈ మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. బ్యారేజీల భద్రత, పనుల నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. పునరుద్ధరణ పనుల్లో కఠినమైన నాణ్యతా ప్రమాణాలు, స్వతంత్ర పరీక్షలు నిర్వహిస్తాం. తాత్కాలిక మరమ్మతులు కాదు.. దీర్ఘకాలం మన్నేలా పునరుద్ధరణ చేపడతాం. పునరుద్ధరణ పూర్తయి భద్రతా అనుమతులు వచ్చాకే బ్యారేజీల నిర్వహణ చేపడతాం' అని ఉత్తమ్ తెలిపారు.

## తెలంగాణ తెగువకు, ధిక్కార స్వరానికి ఐలమ్మ నిలువెత్తు రూపం

-మొదటిపేజీ తరువాయి

నేటి యువతకు ఎప్పుడూ ఆదర్శనీయమని, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆమె స్ఫూర్తి చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. తాను చేపట్టిన శాంతియుత మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ ఆమె పోరాట స్ఫూర్తి అంతర్భాగంగా ఉందన్నారు. చాకలి ఐలమ్మ చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టామని కేసీఆర్ వెల్లడించారు. ఐలమ్మ ఆశయాల సాధనే ధ్యేయంగా తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో మహిళా, శిశు సంక్షేమంతో పాటు రైతాంగం, సబ్బండ కులాల అభ్యున్నతికి ఎన్నో విప్లవాత్మక పథకాలను అమలు చేశామని తెలిపారు. కులవృత్తులకు పునరుజ్జీవం పోసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా తెలంగాణ ఆత్మగౌరవాన్ని మహోన్నతంగా నిలబెట్టామని, ఆనాడు తాము సాధించిన ప్రగతి నేడు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

## ఇక కౌశిక్ రెడ్డి వంతు



**కరీంనగర్ :** పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అస్త్రంగా చేసుకుని సుప్రీంకోర్టు దాకా న్యాయపోరాటం చేసి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయించడంలో బీఆర్ఎస్ అధిష్ఠానం విజయం సాధించింది. ఇప్పటికి బీఆర్ఎస్ అధికారికంగా మూడు సీట్లను కోల్పోయింది. ఇద్దరు ఎమ్మెల్యేలు చనిపోయారు. మూడో ఎమ్మెల్యే అనర్హతకు గురయ్యారు. మరో ఎమ్మెల్యేను కూడా తగ్గించేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లక్ష్యంగా అనర్హత అస్త్రాన్ని సిద్ధం చేస్తోంది. ఒకే దెబ్బకు రెండు అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు తీసుకొచ్చి బీఆర్ఎస్‌ను ఆత్మరక్షణలోకి నెట్టాలన్నది రేవంత్ రెడ్డి సర్కార్ పక్కా ప్లాన్‌గా కనిపిస్తోంది.శాసనసభ సమావేశాల్లో సీనియర్ నేత, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఉద్దేశించి పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, అనుచిత ప్రవర్తనను కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణించింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే శాసనసభ ప్రివిలేజ్ కమిటీ విచారణను ముమ్మరం చేసింది. సభా మర్యాదలు ఉల్లంఘించడం, అసెంబ్లీ సాక్షిగా తోటి సభ్యుడిని అవమానించేలా ప్రవర్తించడంపై కమిటీ నివేదికను సిద్ధం చేస్తోంది. ప్రివిలేజ్ కమిటీ ఇచ్చే సిఫారసుల ఆధారంగా కౌశిక్ రెడ్డిపై శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు లైన్ క్లియర్ అవుతోంది. సభా నియమావళి, శాసనసభ అంతర్గత క్రమశిక్షణ వ్యవహారాల్లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 212 ప్రకారం కోర్టులు నేరుగా జోక్యం చేసుకోలేవన్నది న్యాయ నిపుణుల స్పష్టమైన అభిప్రాయం.గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనూ సరిగ్గా ఇలాంటి సంప్రదాయమే నడిచింది. ఉమ్మడి అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సమయంలో హెడ్‌ఫోన్స్ విసిరేశారన్న కారణంతో కాంగ్రెస్ నేతలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ కుమార్‌ల శాసనసభ సభ్యత్వాలను రద్దు చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. న్యాయస్థానాలు సైతం శాసనసభాపతి నిర్ణయాధికారాల పరిధిని పరిగణనలోకి తీసుకుంటూ తీర్పులు ఇచ్చాయి. ఇప్పుడు అదే అస్త్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తిరగేసి ప్రయోగించేందుకు పూర్తి కసరత్తు చేస్తోంది. దానం నాగేందర్ కేసులో టెన్త్ షెడ్యూల్ నిబంధనలతో కోర్టుల ద్వారా బీఆర్ఎస్ ముందడుగు వేస్తే, కౌశిక్ రెడ్డి విషయంలో అసెంబ్లీ విశేషాధికారాల కమిటీ నివేదిక ద్వారా కాంగ్రెస్ తన రాజకీయ పగను తీర్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంది.ఒకవేళ కౌశిక్ రెడ్డిపై అనర్హత వేటు పడితే.. తెలంగాణలో కేవలం ఖైరతాబాద్ మాత్రమే కాకుండా హుజూరాబాద్ నియోజకవర్గంలోనూ ఉపఎన్నిక అనివార్యమవుతుంది. ఒకవైపు హైదరాబాద్ నగరంలో దానంపై వచ్చిన తీర్పును రాజకీయంగా ఎలా ఎదుర్కోవాలో తెలియక బీఆర్ఎస్ తలమునకలవుతుండగా, మరోవైపు కరీంనగర్ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన హుజూరాబాద్ స్థానంలోనూ ఉపఎన్నికకు వెళ్లాల్సి రావడం గులాబీ పార్టీకి శరాఘాతమే అవుతుంది. దూకుడు ప్రదర్శిస్తున్న కౌశిక్ రెడ్డిని కట్టడి చేయడంతో పాటు, ఆ స్థానాన్ని తిరిగి చేజిక్కించుకుని బీఆర్ఎస్ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయాలని కాంగ్రెస్ భావిస్తోంది. అంతిమంగా, దానంపై వేటు వేయించి సంబరపడేలోపే.. హుజూరాబాద్ రూపంలో బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ డబుల్ షాక్ ఇవ్వడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.

## తెలంగాణ ముద్దు బిడ్డ, చాకలి ఐలమ్మ, జయంతి వేడుకలు ఘనంగా రాంపూర్ లో



**సెప్టెంబర్ 26, సీ కే న్యూస్ చేగుంట :**చేగుంట మండలం రాంపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ 131 వ, జయంతి వేడుకలు గ్రామ రజక సంఘం అధ్యక్షుడు చాకలి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు,అనంతరం రజక సంఘం అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ కోసం ఎన్నో పోరాటాలు చేశారు,పేద నీరు పేద కుటుంబాలకు భూమిని పంచి పంచారు, బడుగు బలహీన వర్గాలకు బాటగ నిలిచారు హ మహానుభావురాలని ఆదర్శంగా తీసుకోవాలని, వారు కోరారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కాశబోయిన సిద్ధిరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాశబోయిన శ్రీనివాస్, కాషాబోయిన శ్రీశైలం, యాపాలరా విజయ్, వార్డు మెంబర్ యాపర్ల నరేష్,శారద, గ్రామ ప్రజలు తిరుపతి, కిష్టయ్య, అశోక్, గణేష్, పోచయ్య, నర్సింలు, లక్ష్మి తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది,

## ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి అగ్ని ప్రమాదంలో నవజాత శిశువును కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ మాజీ ఎంపీ సోయం బాపూరావు



**సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్:**బజార్‌హత్నూర్ మండలం శ్యామ్‌రావుగూడ గ్రామానికి చెందిన హెర్మా ఇశ్రు -- శ్రీమతి నాగుబాయి దంపతుల నవజాత శిశువు ఇటీవల ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందడంతో, విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్, మాజీ ఎంపీ సోయం బాపూరావు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లిఆడే గజేందర్ ,ఈరోజు వారి స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా శిశువు మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ విషాద సమయంలో కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

**డా. నరేష్ జాదవ్ మాజీ ఎంపీ సోయం బాపూరావు మాట్లాడుతూ:**

రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో చిన్నారిని కోల్పోవడం అత్యంత విషాదకరమైన ఘటన అని అన్నారు. తమ బిడ్డను కోల్పోయిన కుటుంబం పడుతున్న బాధను మాటల్లో చెప్పలేమని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయం అందేలా తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య , బజార్‌హత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లివిట్టల్ గారు, మాజీ గుడిహత్నూర్ మండల అధ్యక్షులు అంకత్ రవి బోథ్ యూత్ కాంగ్రెస్ నాయకులు పోత రెడ్డి మాజీ నెడిక్యాప్ డైరెక్టర్ లిభూమన్న డీసీసీ సెక్రటరీ మేకల లిగంగకిషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిజంగు బాపు, మాణిక్, సల్మాన్, చాట్ల రాము తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక రిమ్స్ ఆసుపత్రి వద్ద వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.



**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్:**ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర, ఆమె చేసిన పోరాటాలు, సమాజం కోసం అందించిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. వీరనారి చాకలి ఇలమ్మ ధైర్యం, పట్టుదల, ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటం చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని అన్నారు. ఆమె స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్ఎస్ చిత్రు, మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, బిసి, ఇతర సంఘాల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు,

## పట్టణంలో ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

**సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్ :**

కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ.

పోలీసు శాఖ తో పాటుగా విద్యుత్తు, మున్సిపాలిటీ, రెవెన్యూ, పంచాయతీరాజ్ వివిధ శాఖ ల కృషి అభినందనీయం.

నిర్విరాగంగా 12 రోజుల పాటు శ్రమించిన జిల్లా పోలీసు యంత్రాంగానికి అభినందనలు.

పెన్గంగా వద్ద నిమజ్జన ప్రక్రియ పరిశీలన.

చివరి రోజు నిర్విరామంగా పనిచేసి నిమజ్జన ఉత్సవాలను విజయవంతం చేసిన జిల్లా పోలీసు యంత్రాంగం.

రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఆదిలాబాద్ జిల్లాలోని గణపతి నవరాత్రి ఉత్సవాలను జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు కష్టపడుతూ 12 రోజులపాటు నిద్రాహారాలు మాని విధులను నిర్వర్తించి ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి చేసినందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సంస్కృతి ప్రతి ఏటా కొనసాగాలని కోరారు. అదేవిధంగా 12 రోజులపాటు 24 గంటలు శ్రమించిన పోలీసు సిబ్బంది సివిల్, రిజర్వ్, హోంగార్డ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ, తెలంగాణ స్పెషల్ పోలీస్ వారికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా 100 మంది ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సక్రమంగా విధులు నిర్వర్తించి తమ వంతు పాత్ర పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేశారు. పూర్తిగా జిల్లా వ్యాప్తంగా ఆదిలాబాద్ పట్టణం, ఉట్నూర్, ఇచ్చోడ లాంటి ముఖ్యమైన పట్టణాలలో పూర్తిగా విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా పూర్తి అయినందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. చివరి రోజు రాత్రింబవళ్లు గణపతి నవరాత్రి ఉత్సవాలలో నిర్విరామంగా పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గణపతి ఉత్సవాలను పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా పెనుగంగ వద్ద ఉట్నూర్ ఎఎస్పి రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, అడిషనల్ ఎస్పీలు పి మౌనిక ఐపీఎస్, బి సురేందర్ రావు, డిఎస్పీ ఎం వెంకట నర్సయ్య తో కలిసి నిమర్జనం ప్రక్రియను వేగవంతం చేసి సిబ్బందికి సూచనలు ఇస్తూ, నిమర్జనం పట్టణంలో పూర్తి చేయడం జరిగింది.






**సికె.న్యూస్. గుడియాత్నూర్:**కాంగ్రెస్ పార్టీలో చేరిన పెందుర్ జీవన్ మహారాజ్‌లి గుడిహత్నూర్ మండల కేంద్రంలో శనివారం సామాజిక కార్యకర్త పెందుర్ జీవన్ మహారాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ సోయం బాపురావు, బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు జీవన్ మహారాజ్ తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల ముఖ్య కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మందడి లలితమ్మనుపరామర్శించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు



**సికే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :**చిన్నంబావి మండల కేంద్రంలోని గడ్డ బసాపూర్ గ్రామానికి చెందిన జూపల్లి కృష్ణారావు గారి ముఖ్య అనుచరులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిదంబరం రెడ్డి మాతృమూర్తి గారైన మందడి లలితమ్మ అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గడ్డంబసాపూర్ లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాతృమూర్తి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలవడం, ఆప్యాయతతో పరామర్శించడం ద్వారా మానవతా విలువలను చాటుకున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు చిదంబరం రెడ్డి కుటుంబంతో జూపల్లి కృష్ణారావు గారికి ఉన్న సన్నిహిత అనుబంధాన్ని ఈ పరామర్శ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. అనారోగ్యంతో బాధపడుతున్న మాతృమూర్తి త్వరగా కోలుకోవాలని కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. మందడి చిదంబరం రెడ్డి కుటుంబానికి గ్రామ ప్రజలు, మండల ప్రజలు తమ ఆప్యాయతను, మద్దతును తెలియజేస్తూ ఈ కష్ట సమయంలో అండగా నిలుస్తున్నారు. కష్టకాలంలో ప్రజలతో, కార్యకర్తలతో, వారి కుటుంబాలతో కలిసి నిలబడటమే నిజమైన ప్రజాసేవ అనే భావనను ఈ పరామర్శ కార్యక్రమం ప్రతిబింబించింది. మాతృమూర్తి త్వరగా ఆరోగ్యంగా కోలుకుని కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా ఉండాలని ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు, ముఖ్య అనుచరులు, ప్రజలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా 'స్వచ్ఛ భారత్ సేవా పక్వాడ్'.



**ర్యాలీతో హోరెత్తించిన విద్యార్థులు..**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో,ఎన్.ఎస్.ఎస్ విభాగం భాగస్వామ్యంతో 'స్వచ్ఛ భారత్ సేవా పక్వాడ్' కార్యక్రమాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. నవీన్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి

మాత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,

జిల్లా యువజన అధికారి రాంబాబు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.మల్లయ్య, హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ"స్వచ్ఛత అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు.. అది ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత. పరిసరాల పరిశుభ్రత ద్వారానే ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. ప్రతి విద్యార్థి స్వచ్ఛ భారత్ సందేశాన్ని తమ ఇళ్లకు, గ్రామానికి చేరవేయాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల ప్రాంగణం నుంచి మెయిన్ రోడ్డు వరకు విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరిశుభ్రత, పరిసరాల పరిరక్షణపై పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.

?ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,స్వేరో ఖమ్మం జిల్లా సెక్రెటరీ శ్యాంసుందర్ స్వచ్ఛ పఖ్వాడ్ మండల కోఆర్డినేటర్లు పృథ్వి, చందు మరియు కళాశాల అధ్యాపకులు ఆయుబ్, కృష్ణార్జునరావు, అల్ల విజయ్, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, రాంబాబు, నాగేశ్వరరావు, ఉష, వేణు, పద్మావతి, యశోద, సాయి చరణ్, సూరారెడ్డి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అఖండ జ్యోతి సంపూర్ణం కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్



**సికె.న్యూస్. నేరడిగొండ:**నేరడిగొండ మండలంలోని లఖంపూర్ రామగిరి మహారాజ్ ఆశ్రమంలో నిర్వహించిన అఖండ జ్యోతి సంపూర్ణం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆశ్రమ నిర్వాహకులు ఆడే గజేందర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, లఖంపూర్ రామగిరి మహారాజ్ ఆశ్రమంలో త్వరలోనే రామాలయ నిర్మాణానికి శాంక్షన్ చేయించి, నిర్మాణ పనులను ప్రారంభించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆధ్యాత్మిక అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, నాయకులు సద్దాం, మౌలానా, రామగిరి మహారాజ్ భక్తులు పాల్గొన్నారుద

## చైతన్య యూత్ వినాయకుడి నిమజ్జన పూజలో కాంగ్రెస్ నాయకులు



**సికె.న్యూస్.బోథ్**బోథ్: బోథ్ పట్టణంలోని చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బోథ్ పట్టణ ఎస్సై పురుషోత్తం, పంచాయతీ సెక్రెటరీ అశోక్‌లతో కలిసి మండల అధ్యక్షులు మేరుగు భోజన్న,బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్, కాంగ్రెస్ నాయకులు బారే నాగేందర్ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చైతన్య యూత్ వినాయక మండలి సభ్యులతో కలిసి నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా వినాయక మండలి సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అందరూ సహకరించాలని సూచించారు.

మేరుగు భోజన్న
బోథ్ మండల అధ్యక్షులు
కాంగ్రెస్ పార్టీ

# అంగన్వాడీ సేవలకు ఘన సన్మానం

- పెద్దమారూర్ గ్రామంలో 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమం
- నాగర్ కర్నూలు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మ యాదవ్
- మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొగ్గ కురుమయ్య



**సికె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:** చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దమారూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం చిన్నంబావి మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొగ్గ కురుమయ్య ఆధ్వర్యంలో 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలు, చిన్నారులు మరియు గర్భిణులు, బాలింతలకు అందించే పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణపై కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్ల సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మా యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లను సన్మానించారు. అనంతరం పౌష్టికాహార ప్రాధాన్యతపై నిర్వహించిన 'మాటా ముచ్చట' కార్యక్రమంలో పాల్గొని, పిల్లలు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు సమతుల్యమైన పౌష్టికాహారం ఎంతో అవసరమని వివరించారు. పౌష్టికాహారంతోనే ఆరోగ్యకర సమాజం చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుందని కార్యక్రమంలో పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల ఆరోగ్యం, పరిశుభ్రత, పౌష్టికాహారం విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందిస్తున్న సేవలను అభినందించారు. అంగన్వాడీ--ఆశా వర్కర్లకు సత్కారం గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య, పోషకాహారంపై అవగాహన కల్పించడంలో అంగన్వాడీ, ఆశా వర్కర్ల పాత్ర ఎంతో ముఖ్యమని కార్యక్రమంలో కొనియాడారు. ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న వారిని గుర్తించి శాలువాల తో సన్మానించడం ద్వారా వారి సేవలకు ప్రోత్సాహం కల్పించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గ కురుమయ్య, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, అంగన్వాడీ సేవలపై అవగాహన కల్పిస్తూ ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొగ్గ కురుమయ్య, మండల ఉపాధ్యక్షులు గణేష్ రెడ్డి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు దాసరి నారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కురిసిన వర్షం కారణంగా కూలిన ఇళ్ళు, ఇంట్లో ఉన్న సామగ్రి ధ్వంసం



**సెప్టెంబర్ 26 (సీ కే న్యూస్) చేగుంట,** చేగుంట పట్టణ కేంద్రంలో రాత్రి కురిసిన వర్షానికి, చేగుంట గ్రామానికి చెందిన దళిత పుర్ర ఆగం, ఇళ్ళు శుక్రవారం రాత్రి 10, గంటల సమయంలో పూర్తిగా కూలిపోవడం జరిగింది, కుటుంబీలకు ప్రమాదం తప్పింది. కుటుంబీకులు వేరే ప్రాంతానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి డోర్లు తీసి చూసేసరికి, ఇల్లు కూలిపోయినట్టు గుర్తించారు, బాధితుడు మాట్లాడుతూ రెండు రోజులగ అప్పుడప్పుడు కురిసిన వర్షం కారణంగా ఒకసారిగా ఇల్లు పడిపోవడం జరిగింది, ఇంట్లో లేము కాబట్టే ప్రాణం నష్టం జరగకుండా ఉన్నది, ఇంట్లోని సామగ్రి మొత్తం దెబ్బతిన్నట్లు బాధితులు తెలిపారు.. అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి తనకు సహాయం అందించాలని కోరుతూ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని వారు కోరారు,

# కలెక్టర్ ఆదేశాలకూ కదలని అధికారులు



- కూలిన ఇల్లు.. పట్టని పేదల గోడు!
- దివ్యాంగురాలి గోడు పట్టదా?
- 3 నుంచి 1కు మార్చాలని కలెక్టర్‌కు వినతి.. పరిశీలనకు ఎదురుచూపులు

**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ సెప్టెంబర్ 26 2026:** రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై అర్హులైన పేదలకు న్యాయం జరగడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా దివ్యాంగురాలైన తేజావత్ చంద్రావతి కుటుంబానికి ఇందిరమ్మ ఇంటి విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రావతి భర్త భాషా (లేటు) కుటుంబం ప్రస్తుతం తీవ్ర ఇబ్బందుల్లో జీవిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించిన సమయంలో వారి ఇల్లు శిథిలావస్థలో ఉన్నప్పటికీ నా3 కేటగిరీలో నమోదు చేశారని, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే నా1 కేటగిరీకి అర్హత ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. అనంతరం కురిసిన భారీ వర్షాలకు ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో ప్రస్తుతం రేకులు వేసుకుని, చుట్టూ టార్పాలిన్ పట్టాలు కట్టుకుని దుర్భర పరిస్థితుల్లో నివసిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై చంద్రావతి కుటుంబ సభ్యులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌ను కలిసి, తమ దరఖాస్తును పరిశీలించి నా3 నుంచి నా1 కేటగిరీకి మార్చి ఇందిరమ్మ ఇంటి మంజూరుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్.. దరఖాస్తును పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అయితే కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ఇంటిని పరిశీలించేందుకు రాలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలపై కూడా అధికారులు స్పందించకపోవడంపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### ఇంటి చుట్టూ మురుగునీరు.. పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం?

మరోవైపు చంద్రావతి నివాసం చుట్టూ మురుగునీరు నిలిచిపోవడంతో పారిశుద్ధ్య సమస్య నెలకొన్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. దోమల వ్యాప్తి నివారణకు డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని కోరినా సరైన స్పందన లేదని ఆరోపిస్తున్నారు. గ్రామ సమస్యలపై ఫిర్యాదు చేసిన సమయంలో బాధ్యతారహితంగా మాట్లాడినట్లు కూడా కొందరు గ్రామస్తులు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత పంచాయతీ కార్యదర్శి వివరణ ఇవ్వాల్సి ఉంది.

### సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

గ్రామంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు, సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. జిల్లా అధికారులు బూడిదంపాడు గ్రామాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి చంద్రావతి కుటుంబ పరిస్థితిని అంచనా వేయాలని, నిబంధనల ప్రకారం ఆమెకు అర్హత ఉంటే నా3 నుంచి నా1 కేటగిరీకి మార్చి ఇందిరమ్మ ఇంటి మంజూరుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శిపై వచ్చిన ఆరోపణలపై విచారణ నిర్వహించి, తప్పిదం నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రైతుల భూమి పంటలు వ్యక్తిగత వివరాల డిజిటల్ నమోదు



- అర్హులైన ప్రతి రైతులు తప్పనిసరిగా ఫార్మార్ ఐడి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని
- కొత్తూరు మండలశీ అగ్రికల్చర్ అధికారి గోపాల్ నాయక్

**షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూర్ సి కె న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 26:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలో గూడూరు గ్రామపంచాయతీలో రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సులభంగా అందించేందుకు రైతు రిజిస్ట్రి ప్రక్రియను వ్యవసాయ శాఖ చేపడుతోంది రైతుల భూమి పంటలు వ్యక్తిగత వివరాలను ఒకే డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పారదర్శకంగా అందించేందుకు ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారి గోపాల్ తెలిపారు రైతుల భూమి పంటలు వ్యక్తిగత వివరాలను ఒకే డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేసి రైతులకు ప్రభుత్వ సేవలు సంక్షేమ పథకాలు సులభంగా అందేలా రూపొందించిన వ్యవస్థే రైతు రిజిస్ట్రి జాతీయ స్థాయిలో రైతులకు సమర్థవంతంగా ప్రభుత్వ ప్రయోజనాలు అందించేందుకు ఈ డిజిటల్ ప్రక్రియను అమలు చేస్తున్నారు,రైతు రిజిస్ట్రితో ప్రయోజనాలు,పీఎం కిసాన్ వంటి పథకాల కింద అర్హత ఉన్న రైతులకు సంవత్సరానికి రూ.6,000 ఆర్థిక సహాయం నేరుగా అందే అవకాశం ఉంటుంది,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ పథకాలు తదితర కార్యక్రమాల ద్వారా రైతులకు ప్రయోజనాలు అందుతాయి

రైతు రిజిస్ట్రి ఎలా చేయించుకోవాలి

రైతులు తమ ఆధార్ కార్డు ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్ పట్టాదారు పాస్‌బుక్ తదితర అవసరమైన వివరాలతో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు

గ్రామ స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారి లేదా సంబంధిత వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయించుకోవచ్చు ఆధార్ మొబైల్ నంబర్ వివరాలను నమోదు చేసిన అనంతరం భూమి వివరాలను ధృవీకరించి రైతు రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేస్తారు రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత రైతుకు 11 అంకెల అగ్రిస్టాక్ ఐడీ,రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు,రైతుల మొబైల్ నంబర్ ఆధార్‌కు అనుసంధానం అయి ఉండాలని సూచించారు ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం లేకపోతే ముందుగా ఆ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా, ఏ ఈ ఓ నిఖిల్ వార్డు సభ్యులు గట్టు లక్ష్మీ చంద్రయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాల వేళ.. ప్రజారోగ్యంపై సర్పంచ్ ప్రత్యేక దృష్టి.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం తిరుమలాపురం గ్రామంలో అకాల వర్షాల నేపథ్యంలో సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలోని రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలను తొలగించడంతో పాటు డ్రైనేజీ కాలువల్లో పూడికను తొలగించారు. దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

వర్షాల కారణంగా గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్న సర్పంచ్ వీరబాబును గ్రామ ప్రజలు అభినందించారు. కార్యక్రమానికి సహకరించిన ప్రజలకు సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు.

## స్వచ్ఛ భారత్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు:

- పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం...
- ప్రిన్సిపాల్ పి. నవీన్ బాబు...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను, పరిశుభ్రతపై అవగాహనను పెంచేందుకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛ భారత్ సేవా పక్వాడ్' కార్యక్రమం నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ఫూర్తిదాయకంగా సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించారు. వ్యాసరచన పోటీలలో బి.హాసిని (ప్రథమ స్థానం), బి.నందిని (ద్వితీయ స్థానం) సాధించారు. వక్తృత్వ పోటీలలో బి.సాయికిరణ్ (ప్రథమ స్థానం) ఎం. రాకేష్(ద్వితీయ స్థానం) గెలుపొందారు. పోటీల అనంతరం జరిగిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ పి. నవీన్ బాబు మాట్లాడారు. "విద్యార్థి దశ నుంచే పరిశుభ్రత, స్వచ్ఛత పట్ల అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలి. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన దేశాన్ని నిర్మించగలము" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,జిల్లా యువజన అధికారి రాంబాబు, ఎన్ఎస్ఎస్ పిఓ మల్లయ్య,ప్రజాప్రతినిధులు, కోఆర్డినేటర్లు పృథ్వి, చందు, స్వేరో ఖమ్మం జిల్లా కార్యదర్శి శ్యామ్ సుందర్, రిటైర్డ్ హెడ్మాస్టర్ అంబటి శాంతయ్యలతో పాటు కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చందాయిపేటలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ - సేవా భావంతో సర్పంచ్ మహేశ్వరి సాయిబాబా,

- అర్హులకు అందజేశారు,
- ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం,సర్పంచ్,




**సెప్టెంబర్ 26 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండలం చందాయిపేట గ్రామ పంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబా దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని నిరుపేద కుటుంబాలను గుర్తించి, అర్హులందరికీ రేషన్ కార్డులు అందేలా చొరవ తీసుకున్నందుకు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ ప్రత్యేకంగా, మాట్లాడుతూ

చందాయిపేట గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు నాయకులు, కలిసికట్టుగా సేవా భావం కలిగిన ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు, ఉపసర్పంచ్ నాగేష్ గుప్తా మాట్లాడుతూ సర్పంచ్ తాలూకా సాయిబాబా కి మంచి పేరుంది అని అన్నారు, మహేశ్వరితో కలిసి గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయడంలో ముందుంటున్నారు. పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకుపోతూ, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్న నాయకుడిగా గ్రామస్తుల నుండి ప్రశంసలు అందుకుంటున్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబా,ఉప సర్పంచ్ నగేష్ గుప్తా, పంచాయతీ సెక్రెటరీ కృష్ణ, జిపిఓ రత్నకుమారి, వార్డు నెంబర్ తోట గోల మధు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక లడ్డు వేలంపాటలో కైవాసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీను

- రూ.3.85 లక్షలకు వినాయక లడ్డూ సొంతం చేసుకున్న "రాయికల్ శ్రీనివాస్"
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో భక్తిశ్రద్ధలతో లడ్డూ వేలంపాట
- వేలంలో లడ్డూ దక్కించుకున్న కాంగ్రెస్ నాయకుడికి ఎమ్మెల్యే అభినందనలు



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 26:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఫరూక్ నగర్ మండలం షాద్నగర్ పట్టణంలో భగత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వినాయక లడ్డూ వేలంపాటలో ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ రూ.3 లక్షల 85 వేలకు లడ్డూను సొంతం చేసుకున్నారు. షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి తదితరుల సమక్షంలో ఉత్సాహంగా సాగిన వేలంపాటలో రాయికల్ శ్రీనివాస్ ఆసక్తిగా పాల్గొని అత్యధిక మొత్తానికి లడ్డూను దక్కించుకున్నారు.

స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై లడ్డూ వేలంపాట కార్యక్రమంలో పాల్గొన్నారు. లడ్డూను సొంతం చేసుకున్న రాయికల్ శ్రీనివాస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో లడ్డూను తలపై పెట్టుకుని గణనాథుడిపై తన భక్తిని చాటుకున్నారు. ఈ దృశ్యం అక్కడున్న భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ నవరాత్రుల పాటు పూజలు అందుకున్న వినాయకుడి లడ్డూను భక్తిశ్రద్ధలతో వేలంపాటలో సొంతం చేసుకోవడం శుభపరిణామమన్నారు. లడ్డూను దక్కించుకున్న రాయికల్ శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో ఆయన కుటుంబంతో పాటు ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

భగత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే శంకర్ అభినందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అందే మోహన్ ముదిరాజ్‌తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.

వినాయక ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందించేలా మరింత ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే శంకర్ ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు..

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా ఈసీసీఈ డే వేడుకలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకానిలో -2, 3 అంగన్వాడీ కేంద్రాల్లో ఈసీసీఈ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు భద్ర, బేబీకుమారి, అనూష ఆధ్వర్యంలో ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న విద్యాబోధన, ఆటపాటల ద్వారా నేర్పిస్తున్న అంశాలు, చిన్నారుల ప్రతిభా నైపుణ్యాలను తల్లిదండ్రుల సమక్షంలో ప్రదర్శించారు. ఆటపాటలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో మేధో వికాసం, శాస్త్రీయ ఆలోచనా విధానం, సృజనాత్మకత పెంపొందేలా విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల ప్రతిభను తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆసక్తిగా తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలహ ఉపాధ్యాయులు నోబుల్ మాట్లాడుతూ.. బాల్యదశ నుంచే చిన్నారులకు క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అవసరమన్నారు. చిన్నారుల సంరక్షణతో పాటు పోషక విలువలు కలిగిన ఆహారం అందిస్తూ, ఆటపాటల ద్వారా మేధో వికాసం కలిగేలా అంగన్వాడీ కేంద్రాల్లో విద్యాబోధన అందించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మారమ్మవాడలో ఘనంగా గణేష్ ఉత్సవాలు.







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 26.** యాదాద్రి భువనగిరి జిల్లా.వలిగొండ మండలంలోని మారమ్మవాడలో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లడ్డూ, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా లడ్డు అన్నదాత పులిహోర ప్రసాదాన్ని అందించిన దాత శ్రీమతి--శ్రీ దేశపాక కృష్ణస్వామి--వసంత దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. దేశపాక కృష్ణస్వామి కుటుంబ సభ్యులకు గణేష్ మహారాజ్ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఉత్సవ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవానికి హాజరైన భక్తులకు కమిటీ సభ్యులు పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# గ్యాస్ పైప్‌లైన్ వివాదంపై ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి ఆవేదన



- ఆరోపణలకు ఆధారాలు చూపించాలి.. గ్రామ ప్రజల అభిప్రాయమే కీలకం
- గ్రామంలోకి గ్యాస్ పైప్‌లైన్‌ను అనుమతించేది లేదన్న ఉపసర్పంచ్

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 26:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో గ్యాస్ పైప్‌లైన్‌కు సంబంధించి నెలకొన్న వివాదంపై ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి స్పందించారు. శనివారం వార్డు సభ్యులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి మాట్లాడుతూ,, తనపై కాంట్రాక్టర్ నవీన్ గౌడ్ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతోనే గ్యాస్ పైప్‌లైన్ విషయంలో అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిపారు. పైప్‌లైన్ వల్ల భవిష్యత్‌లో అనుకోని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందనే ఆందోళనతోనే గ్రామంలోకి గ్యాస్ పైప్‌లైన్ రాకుండా అడ్డుకున్నామని వివరించారు. తనపై ఇష్టానుసారంగా ఆరోపణలు చేయడం సరికాదని, ఆరోపణలకు సంబంధించి ఆధారాలు ఉంటే వాటిని చూపించాలని శంతన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆధారాలు లేకుండా అనవసరమైన ఆరోపణలు చేస్తూ తనను ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు. గ్రామ ప్రజలందరూ తీర్మానం ప్రకారం గ్యాస్ పైప్‌లైన్ గ్రామం మీదుగా వెళ్లేందుకు అంగీకరిస్తే తాము కూడా అందుకు సమ్మతిస్తామని తెలిపారు. అయితే గ్రామ ప్రజలు గ్యాస్ పైప్‌లైన్ వద్దని స్పష్టంగా చెబితే మాత్రం గ్రామంలోకి పైప్‌లైన్‌ను తీసుకురావడానికి అనుమతించబోమని అన్నారు.

కాంట్రాక్టర్ నవీన్ గౌడ్ తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించే వరకు గ్రామంలోకి గ్యాస్ పైప్‌లైన్ తీసుకురావడానికి తాము అంగీకరించబోమని ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో గ్రామ ప్రజల అభిప్రాయానికే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు

# అంగన్వాడి టీచర్లను ఘనంగా సన్మానించిన బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు మమతా రెడ్డి

- సేవా సంకల్ప్ అభియాన్‌లో సేవ చేసే చేతులకు సత్కారం..
- బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మమతారెడ్డి గారిచే అంగన్వాడీ టీచర్లకు బీజేపీ తరపున ఘన సన్మానం



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 26:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని సిద్దాపూర్ పెంజర్ల అంగన్వాడి టీచర్లకు గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మమతారెడ్డి కొత్తూరు మండలంలోని ఇమ్ములనర్వ, పెంజర్ల సిద్దాపూర్ గ్రామాల అంగన్వాడీ టీచర్లను ఘనంగా సన్మానించారు. బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మమతారెడ్డి గారి ఆధ్వర్యంలో, బీజేపీ కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి గారితో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యతో పాటు గ్రామీణ సమాజానికి అంగన్వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు సేవలు అందిస్తూ సమాజ ఆరోగ్య, సంక్షేమ రంగాల్లో అంగన్వాడీ టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు మంగలి రమేష్, మండల జనరల్ సెక్రెటరీలు గొడుగు గణేష్, వనం శ్రీనివాస్, మండల కార్యదర్శి భైరవుని నరసింహ, బూత్ అధ్యక్షులు వనం జంగయ్య, పాముల మురళి, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కొండల చారి, కార్యకర్తలు వనం యాదయ్య, కట్ట యాదయ్య, బ్యాగరి శ్రీను, వనం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నుంచే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి

- ఆటలతోనే సమగ్ర వ్యక్తిత్వ వికాసం
- చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి
- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత
- మధిరలో ఉత్సాహంగా ప్రారంభమైన క్రీడ పోటీలు









**సి కే న్యూస్ ప్రతినిధి మధిర :** పాఠశాల దశ నుంచే విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసుకోవాలని,అందుకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత స్పష్టం చేశారు. శనివారం మధిర పట్టణంలోని టీవీఎం పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రిబ్బన్ కట్ చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఆటల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని,ఓటమిని చూసి నిరుత్సాహపడకుండా గెలుపును వినయంతో స్వీకరించాలని,ఓటమిని తదుపరి విజయానికి మెట్లుగా మలచుకోవాలని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తోందని,విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం వివిధ విభాగాలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఆమె బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.శామ్యూల్ పాల్,మధిర టౌన్ ఎస్ ఐ నవిత,కాంగ్రెస్ నాయకులు మిరియాల వెంకటరమణ గుప్తా, పాటిబండ్ల సత్యంబాబు, కౌన్సిలర్ నగరికంటి రాజేశ్వరి,కాంగ్రెస్ నాయకులు సామినేని రామనాథం,సూర్యదేవర కోటేశ్వరరావు,పిటి చిన్ని, ఉపాధ్యాయులు, పీటీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడిన ఐలమ్మ చరిత్ర చిరస్మరణీయం

**చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటితరానికి స్ఫూర్తిదాయకం..... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**సి కే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ఖమ్మం : సమాజంలోని అసమానతలకు ఎదురొడ్డి, వెట్టిచాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని , వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శనివారం ఖమ్మం , వైరా రోడ్డులోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సమీపంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా డాక్టర్ కేవీ కృష్ణారావు మాట్లాడుతూ ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాదు ట్యాంక్ బండ్ పై పెట్టాలని డిమాండ్ చేశారు . చాకలి ఐలమ్మ

భూ పోరాటం , తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తనదైన పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు . ఆమె పోరాట పటిమ , ధైర్యసాహసాలు మహిళా శక్తికి ప్రతీకగా నిలిచాయని , నేటి తరానికి కూడా ఆమె జీవితం ఆదర్శప్రాయమని అన్నారు . కొత్త కొండ శ్రీలక్ష్మి మాట్లాడుతూ జనగం జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు . సమాజ హితం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను , వారి సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి , వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు . తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని , మహిళా శక్తిని చాటి చెప్పారని కలెక్టర్ అన్నారు. ఆమె ఆశయాలు , పోరాట విలువలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి.జ్యోతి , దుంపటి నగేష్ , సట్టు వెంకటేశ్వర్లు , ఎడపల్లి భాస్కర్ , పడిగెల కృష్ణవేణి , కనతాల వెంకన్న , వల్లంకొండ కొండలు , ఎడపల్లి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో, బొజ్జ గణపయ్య శోభయాత్ర పొలంపల్లిలో కన్నుల పండుగ,

**సెప్టెంబర్ (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వర గణపయ్య శోభయాత్ర అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

జై భీమ్ జెండాలు, నీలి కండువాలతో యువకులు ఉత్సాహంగా పాల్గొని, డప్పు వాయిద్యాలతో, గణపతి నినాదాలతో గ్రామ వీధుల్లో ఊరేగింపు చేశారు. ట్రాక్టర్ పై అందంగా అలంకరించిన బొజ్జ గణపయ్యను చూడడానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

సమానత్వం, సౌభ్రాతృత్వం చాటుతూ, అంబేద్కర్ ఆశయాలతో, భక్తి భావంతో ఈ శోభయాత్ర సాగడం విశేషం. యువత ఐక్యతకు ఇది నిదర్శనమని గ్రామ పెద్దలు అభినందించారు.

గణపతి బప్పా మోరియా! జై భీమ్, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,



## కేర్చుపల్లిలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్







**సి కె న్యూస్, వలిగొండ మండల ప్రతినిధి బాలరాజు, సెప్టెంబర్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేర్చుపల్లి గ్రామపంచాయతీ వద్ద లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ మద్దెల మంజుల నిర్వహణలో, ముఖ్య అతిథి కళ్లెం కృష్ణారెడ్డి సమక్షంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి మెడిసిన్ టాబ్లెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా కళ్లెం కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజానికి మంచి చేయాలనే ఆలోచనతో సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయాలని భావించినట్లు తెలిపారు.

తల్లిదండ్రుల రుణాన్ని పూర్తిగా తీర్చుకోలేమని, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి కొంతైనా మేలు చేయాలనే ఉద్దేశంతో లయన్స్ ఇంటర్నేషనల్ టీం సహకారంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.క్యాంప్‌కు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకోవడం ఆనందంగా ఉందని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ మద్దెల మంజులను శాలువాతో సన్మానించగా, గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో కళ్లెం కృష్ణారెడ్డి బృందం సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, కేర్చుపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు, లయన్స్ ఇంటర్నేషనల్ సభ్యులు, వైద్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి చర్యలు

- డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో పలు సమస్యలపై వినతులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సికే న్యూస్ ప్రతినిధి,**ఇల్లందు సెప్టెంబర్ 26 : ఇల్లందు టీజీఎస్ఆర్టీసీ డిపోలో శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు, ప్రజాప్రతినిధులు పలు సమస్యలను డిపో మేనేజర్ శ్రీమతి సుభాషిని దృష్టికి తీసుకెళ్లగా, వాటిపై ఆమె సమాధానాలు ఇచ్చారు.ఇల్లందు నుంచి విజయవాడకు, ఇల్లందు నుంచి వరంగల్--సిద్దిపేట మీదుగా మెదక్‌కు కొత్త బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరారు. పట్టణంలోని జగదాంబ సెంటర్ మూలమలుపు వద్ద బస్సులు నిలుపుతున్న విషయంపై అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రి, ఓపెన్‌కాస్ట్, నిజాంపేట స్టేజీల వద్ద బస్సులు నిలపాలని కోరారు.మహబూబాబాద్ రూట్‌లో సత్యనారాయణపురం నుంచి చిన్నకిష్టాపురం, పెద్దకిష్టాపురం గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, ఖమ్మం నుంచి రాత్రి 10 గంటల తర్వాత ఇల్లందుకు బస్సు నడపాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం నుంచి నేరుగా గుండాలకు సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరారు.ఇల్లందు నుంచి ఆలపల్లి క్రాస్‌రోడ్ మీదుగా మర్కోడుకు పల్లెవెలుగు బస్సు సర్వీస్ నడపాలని, శెట్టిపల్లి మీదుగా గుండాలకు ఉదయం 8 గంటలకు బస్సు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఇల్లందు--మాణిక్యారం రూట్‌లో మసివాగు, ముత్తారంపట్ట, వీరాపురం, శాంతినగర్, పంపుగూడెం గ్రామాల మీదుగా సర్వీసు నడపాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు.ఇల్లందు నుంచి హైదరాబాద్‌కు ఏసీ బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని, ఇల్లందు--కొత్తగూడెం రూట్‌లో బొజ్జాయిగూడెం స్టేజి వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులను నిలపాలని కోరారు. ఇల్లందు బస్టాండ్‌లో మినరల్ వాటర్ సౌకర్యం కల్పించాలని, మరుగుదొడ్లను 24 గంటలు అందుబాటులో ఉంచాలని, వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలను తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు సూచించారు.ప్రయాణికుల నుంచి వచ్చిన సమస్యలు, సూచనలను పరిశీలించి త్వరలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ శ్రీమతి సుభాషిని తెలిపారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు.

# వినియోగదారుడి ప్రమేయం లేకుండానే ఫీడ్‌బ్యాక్ నమోదు?

- ఎస్‌బీఐ జిల్లా పరిషత్ బ్రాంచ్‌లో సేవల ఆలస్యంపై ఖాతాదారుల అసంతృప్తి
- ఫోన్ నంబర్, ఓటీపీ తీసుకుని ఫీడ్‌బ్యాక్ మార్చారంటూ ఆరోపణలు




**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ సెప్టెంబర్ 26 2026:** ఖమ్మం జిల్లా పరిషత్ ప్రాంతంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బ్రాంచ్‌లో వినియోగదారులకు అందాల్సిన బ్యాంకింగ్ సేవలు ఆలస్యమవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్యాంకు పనుల నిమిత్తం వచ్చే ఖాతాదారులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, తమ సమస్యలకు సరైన స్పందన లభించడం లేదని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

బ్యాంకు సేవలపై వినియోగదారుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన ఫీడ్‌బ్యాక్ విధానంపైనా తాజాగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వినియోగదారుడి సమక్షంలో, అతని వాస్తవ అభిప్రాయం మేరకు ఫీడ్‌బ్యాక్ నమోదు చేయాల్సి ఉండగా, అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

బ్యాంకు సేవలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని భావించిన ఓ వినియోగదారు నరేష్ అనే అధికారిని సంప్రదించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తన ఫోన్ నంబర్‌తో పాటు ఓటీపీ తీసుకున్నారని, అనంతరం తన సమక్షంలో లేదా స్పష్టమైన అంగీకారం లేకుండానే తనకు అనుకూలంగా ఫీడ్‌బ్యాక్ నమోదు చేసినట్లు ఆరోపించారు.

తాను ఎదుర్కొన్న సమస్యలు, సేవల ఆలస్యం, సిబ్బంది స్పందన తదితర అంశాలపై వాస్తవ అభిప్రాయాన్ని నమోదు చేయాల్సి ఉండగా, తన అభిప్రాయానికి భిన్నంగా ఫీడ్‌బ్యాక్ నమోదు చేయడంపై ప్రశ్నించినట్లు సదరు వినియోగదారు తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారి "గత ఫీడ్‌బ్యాక్ చేయమని మీరే చెప్పారు కదా.. ఇప్పుడు ఏమైంది?" అంటూ సమాధానం ఇచ్చారని ఆయన ఆరోపించారు.

వినియోగదారుల నుంచి ఫోన్ నంబర్లు, ఓటీపీలు తీసుకుని వారి ప్రమేయం లేకుండానే ఫీడ్‌బ్యాక్ నమోదు చేస్తున్నారనే ఆరోపణలు నిజమైతే, ఫీడ్‌బ్యాక్ వ్యవస్థ ఉద్దేశమే ప్రశ్నార్థకంగా మారుతుందని పలువురు ఖాతాదారులు పేర్కొంటున్నారు. ఫీడ్‌బ్యాక్ ద్వారా వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, సేవల నాణ్యత, సిబ్బంది స్పందన వంటి అంశాలు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లాల్సి ఉంటుందని వారు చెబుతున్నారు.

అయితే వినియోగదారుడి వాస్తవ అభిప్రాయానికి బదులుగా ఇతరులు ఫీడ్‌బ్యాక్ నమోదు చేస్తే బ్యాంకులో నెలకొన్న పరిస్థితులు ఉన్నతాధికారులకు పూర్తిస్థాయిలో తెలియకపోయే అవకాశం ఉందని ఖాతాదారులు అంటున్నారు. అదే సమయంలో ఫోన్ నంబర్, ఓటీపీ వంటి వ్యక్తిగత వివరాలను ఇతరులతో పంచుకునే విషయంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

ఈ వ్యవహారంపై సంబంధిత బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి, ఫీడ్‌బ్యాక్ నమోదు విధానంపై సమగ్ర విచారణ చేపట్టాలని ఖాతాదారులు కోరుతున్నారు. వినియోగదారుల ఆరోపణల్లో వాస్తవం ఎంతమేర ఉందో తేల్చి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు నిర్ధారణ అయితే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ వైపు భారీ వలసలు




**సికె.న్యూస్.గుడియాత్నూర్**

పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు

ఆడే గజేందర్, నరేష్ జాదవ్, సోయం బాపురావ్ ఆధ్వర్యంలో చేరిన నాయకులు

ఘనంగా కండువాలు కప్పి ఆహ్వానించిన నేతలు

గుడిహత్నూర్ బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం వ్యక్తమవుతోంది. జిల్లా అగ్రనాయకుల ప్రత్యేక చొరవ, వ్యూహాత్మక మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు సాగుతున్నాయి. శనివారం ఊర్వత రోహిత్, పెందూర్ జీవన్ల ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ భారీ చేరికల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బోథ్ ఇంచార్జ్ ,=ఖ=ా జిల్లా అధ్యక్షుడు ఆడే గజేందర్, ఐజజ అధ్యక్షులు నరేష్ జాదవ్, మాజీ ఎంపీ సోయం బాపురావు లు పార్టీలోకి వచ్చిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. లిబోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ...

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పాలనకు ఆకర్షితులై రాష్ట్రవ్యాప్తంగా పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని అన్నారు.బోథ్ నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు తాము అహర్నిశలు శ్రమిస్తున్నామని, పార్టీ నమ్ముకుని వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా తాము కలిసికట్టుగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ఊర్వత రోహిత్, పెందూర్ జీవన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిలో సెడ్మకి రామ్ చందర్, ఊర్వత దస్రు, సోయం సుదర్శన్, వెడ్మా లక్ష్మణ్, సోయం జ్యోతిరామ్, సోయం మహేష్, సెడ్మాకి సంతోష్, పెందూర్ నాగరావ్, ఊర్వత నాందేవ్, మెస్రం జంగు బాబు, సోయం లక్ష్మణ్, జుగ్నక్ లింగు, మెస్రం భీమ్ రావు, సోయం భరత్, సోయం జుగాది రావు, కాత్లె రామ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్, గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు, గుడిహత్నూర్ మండల కేంద్రం సర్పంచ్ ఆడే శీల, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వాగ్మారె విశ్వాంబర్ లతో పాటు గుడిహత్నూర్ మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గద్వాలలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు




- పర్యాటక అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి
- చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలపై విస్తృత ప్రచారం అవసరం
- పర్యాటక రంగంతో యువతకు ఉపాధి అవకాశాలు
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. జిల్లాలోని చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. అనంతరం గద్వాల మెడికల్ కళాశాలలో వివిధ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించారు. ఎమ్మెల్యేను ట్రైనీ కలెక్టర్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

**పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి**

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తే సందర్శకుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు. చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, వసతి, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి, వ్యాపారులకు ఆదాయ అవకాశాలు పెరగడంతో పాటు జిల్లా ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.

## శ్రీ శ్రీ భీమ లింగేశ్వర ఆల నిర్మాణం కొరకు రెండు లక్షల రూపాయలు విరాళం

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**గద్వాల పట్టణంలోని 16వ వార్డులోని భీమ్ నగర్ ఎందు శ్రీ శ్రీ భీమలింగేశ్వర ఆలయ నిర్మాణం కొరకు రెవెన్యూ కాలనీకి చెందిన గాజులపాడు రాఘవేంద్ర రెడ్డి రెండు లక్షల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది



## గోగుల రాజ్యలక్ష్మి వర్ధంతిలో బి ఆర్ఎస్ నాయకులు



**మధిర సెప్టెంబర్ 26 (సికె న్యూస్)ప్రతినిధి.**మధిర హోం గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న గోగుల రవి సతీమణి రాజ్యలక్ష్మి ప్రథమ వర్ధంతి కార్యక్రమం లో నివాళులు అర్పించిన బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, గద్దల స్వామి, కోరారు రాఘవరావు, అంగడాల గోపీనాథ్

## మాజీ ప్రధాని శ్రీ డాక్టర్ మన్మోహన్ సింగ్ కి ధన్యవాదాలు మధిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అద్దంకి రవికుమార్




**మధిర సెప్టెంబర్ 26 (సికె న్యూస్)ప్రతినిధి.**భారతదేశంలో ఆర్థిక సంస్కరణలకు పితామహులు, భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టుటకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు కేంద్ర క్యాబినెట్లో ఆర్థిక మంత్రిగా పనిచేస్తూ లీబర్లైజేషన్ గ్లోబలైజేషన్ ప్రైవేటైజేషన్ ఆన్ నూతన ఆర్థిక సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేసిన గొప్ప పరిపాలన దక్షకులు ఆర్థికశాస్త్ర మేధావి భారత మాజీ ప్రధానమంత్రి గౌరవ శ్రీ డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా ఘన నివాళి అమరహై మన్మోహన్ సింగ్ జి

అద్దంకి రవికుమార్

డైరెక్టర్.

మధిర మార్కెట్ కమిటీ

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కేటీఆర్ సమావేశం,హాజరైన లింగాల కమల్ రాజు



**మధిర సెప్టెంబర్ 26(సికె న్యూస్)ప్రతినిధి.**
ఎన్‌రోల్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి: కేటీఆర్
హాజరైన ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ ఇంచార్జీలు
హైదరాబాద్: రాష్ట్రంలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. ఎన్నికలకు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు. ఆరు జిల్లాల నేతలతో దశలవారీగా సమావేశమవుతున్న ఆయన.. ఇందులో భాగంగా వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల నేతలతో విడివిడిగా భేటీ అయ్యారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై వారికి దిశానిర్దేశం చేశారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ అత్యంత కీలకమైన అంశమని కేటీఆర్ పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు విస్తృతంగా కృషి చేయాలని సూచించారు. ఎన్‌రోల్‌మెంట్‌కు సంబంధించి పార్టీ పరంగా అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు పలు సూచనలు చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయానికి పార్టీ యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండేలా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగులు, గ్రాడ్యుయేట్లను మోసం చేసిందన్న ఆగ్రహం వారిలో తీవ్రంగా ఉన్నదని కేటీఆర్ అన్నారు. చదువుకున్నవారు తమ సమస్యలతోపాటు తమ కుటుంబాలు, అన్నదాతలు, మహిళలు, యువత సహా రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలను గమనిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు ద్రోహం చేసిందన్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదని అన్నారు. అయితే ఆ వ్యతిరేకత బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఓటుగా మారేలా ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పార్టీ నేతలకు సూచించారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా మరో రెండు రోజుల్లో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నేతలతో కేటీఆర్ సమావేశం కానున్నారు. ఆయా జిల్లాల నేతలతో విడివిడిగా భేటీ అయి ఎన్నికల కార్యాచరణపై చర్చించనున్నారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసేలా బాధ్యతలు, కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు.గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్, ఖమ్మం, నల్లగొండ పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఈసారి పార్టీ ఎవరిని అభ్యర్థిగా నిలబెట్టినా విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అభ్యర్థి ఎవరైనా ఎన్నిక పార్టీ గుర్తుపైనే జరుగుతుందని, నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## బాల గణేష్ ఉత్సవ కమిటీలో ,,,,ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలి

మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సుజాత రామనాథం



**మధిర సెప్టెంబర్ 26(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర లడక బజారులో బాల గణేష్ ఉత్సవ కమిటీ లో భాగంగా ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని మధిరం మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం ఆకాంక్షించారు. స్థానిక 18 వ వార్డు లడక బజార్ లో బాలగణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం నిర్వహించిన గణపతి అభిషేకాలు, గణపతి హోమం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలగణేష్ యూత్ వారు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. 13వ రోజు వినాయక విగ్రహం వద్ద వినాయక ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు చేయడంతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో గణపతి హోమం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సూర్యదేవర కోటేశ్వ రరావు, మట్టూరి రాజా, చేబ్రోలుభాస్కరరావు, కూరపాటి శ్రీను, ఎర్ర శ్రీనివాసరావు, గరీన నగేష్, మట్టూరి అరవింద్, బాహటం వెంకటేశ్వరరాజు, ముల్లంగిభాను, కాంతాల రవి, తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల బెడదకు చెక్ : కుక్కలను పట్టించిన గ్రామ సర్పంచ్




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**రామకృష్ణపురం గ్రామంలో గత కొన్ని రోజులుగా,ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వీధి కుక్కల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి,ఉపసర్పంచ్ గాదె రామారావు ప్రత్యేక చొరవ తీసుకుని, డాగ్ క్యాచర్స్ సహాయంతో గ్రామంలోని వీధి కుక్కలను పట్టించడం జరిగిది.ఇటీవల కాలంలో గ్రామంలో వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. పాఠశాలలకు వెళ్లే చిన్న పిల్లలపై, రాత్రి వేళల్లో ఇళ్లకు వెళ్లే వాహనదారులపై వీధికుక్కలు దాడులు చేస్తుండటంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు ఈ విషయాన్ని గ్రామస్థులు సర్పంచ్ దృష్టికి తీసుకరాగ . గ్రామ ప్రజల మేలుకోరి సమస్యను గుర్తించిన, సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రత్యేక సిబ్బందిని గ్రామానికి రప్పించారు. గ్రామ వీధుల్లో తిరుగుతున్న కుక్కలను సురక్షితంగా బంధించి, వాటిని సురక్షిత ప్రాంతానికి లేదా గ్రామాలకు దూరంగా తరలించాలని డాగ్ క్యాచర్స్ కి తెలియజేశారు, ఆలాగే గ్రామ అభివృద్ధి,గ్రామప్రజల శ్రేయస్సే తమకు ముఖ్యమని,తెలియజేశారు.!

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం.. ఘనంగా జయంతి వేడుకలు



**మధిర సెప్టెంబర్ 26(సికె న్యూస్)ప్రతినిధి.**వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మధిరలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు.ఈ సందర్భంగా వారు చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలను, భూమి కోసం, పేదల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిర్యాల వెంకటరమణ గుప్తా, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, సాలిక సురేష్, కాంగ్రెస్ నాయకులు అల్లాడి గోపాల్రావు మోదుగు బాబు, మైలవరపు చక్రి, దోర్నాల సునీల్, బాడిస రవి, గాలి ప్రసాద్, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు


## సోషల్ మీడియా ప్రచారంతోనే పర్యాటక రంగానికి విశేష ఆదరణ: కలెక్టర్ రాజర్షిషా



**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాదు:**ఆదిలాబాదు జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సోషల్ మీడియా వేదికగా పూర్తిస్థాయిలో ప్రచారం కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. 'డిజిటల్ అజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడిజైన్ టూరిజం' అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమం సాగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కుంటాల, పొచ్చెర జలపాతాలు, మావల పార్కుతో పాటు కేస్లాపూర్ నాగోబా, జైనథ్, సిరిచల్మ దేవాలయాల ప్రాముఖ్యతను వివరిస్తూ ఇన్ ఫ్లుయెన్సర్లు రూపొందిస్తున్న రీల్స్, వీడియోలు యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లలో మిలియన్ల కొద్దీ వీక్షణలు సాధిస్తూ జిల్లాకు గొప్ప గుర్తింపు తెస్తున్నాయని ప్రశంసించారు. అలాగే, హెరిటేజ్ అండ్ డిజిటల్ లైబ్రరీ మిషన్ ద్వారా ప్రాచీన తాళపత్రాలు, రాజుల కాలం నాటి రాతప్రతులను ఆధునిక సాంకేతికతతో డిజిటల్ రూపంలో భద్రపరుస్తున్నట్లు తెలిపారు.అనంతరం పర్యటక శాఖ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కలెక్టర్ నగదు బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ రవీందర్ రాథోడ్, జిల్లా విద్యాశాఖ అధికారిని మాధవి, డీఐఈఓ జాదవ్ గణేష్, జిల్లా పర్యాటక అధికారి శాఖ రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని శ్రీ డాక్టర్ మన్మోహన్ జయంతి సందర్భంగా ఘన నివాళి,,,,, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు

**మధిర సెప్టెంబర్ 26(సికె న్యూస్)ప్రతినిధి.** భారతదేశంలో ఆర్థిక సంస్కరణలకు పితామహులు, భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టుటకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు కేంద్ర క్యాబినెట్లో ఆర్థిక మంత్రిగా పనిచేస్తూ లీబర్లైజేషన్ గ్లోబలైజేషన్ ప్రైవేటైజేషన్ అన్ నూతన ఆర్థిక సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేసిన గొప్ప పరిపాలన దక్షకులు ఆర్థికశాస్త్ర మేధావి భారత మాజీ ప్రధానమంత్రి గౌరవ శ్రీ డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా ఘన నివాళి
అమరహై మన్మోహన్ సింగ్ జి కర్నాటి రామారావు కృష్ణాపురం గ్రామ మాజీ సర్పంచ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి.




## మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి పూజలు



**మధిర సెప్టెంబర్ 26(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సభ్యులందరూ కలిసి గంగమ్మ తల్లికి మరియు కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందిచాలా రోజుల తర్వాత చెరువు నిండి అలుగు పారుతూ జలకళ సంతరించుకున్న వేళ ఆనందోత్సవాలతో గంగమ్మ తల్లిని ఆహ్వానిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది
ఈ సందర్భంగా గౌరవ సభ్యులు వేలివేల శ్రీధర్ మాట్లాడుతూ ఇన్ని రోజులు వర్షాలు లేకపోవడంతో రైతులు చాలా ఆందోళనకు గురయ్యారని ఈ వర్షంతో కొంచెం ఊపిరి పీల్చుకున్నారు అని ఇలాగే ఇంకా సమృద్ధిగా వర్షాలు కురవాలని అందరూ సంతోషంగా ఉండాలని మా మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ తరపున కట్ట మైసమ్మ తల్లికి మరియు గంగమ్మ తల్లికి ఈ పూజలు నిర్వహించడం జరిగింది అని అన్నారుఈ సందర్భంగా సముద్రాల ఉపేంద్ర సభ్యులందరికీ తేనేటి విందు అందించారుఈ కార్యక్రమంలో చుక్కా రాంబాబు వల్లపోతు ప్రసాదరావు జంగా శ్రీనివాస్ రెడ్డి ఊటుకూరి భాస్కరరావు శీలం శ్రీనివాసరెడ్డి గండూరి రాంబాబు రావూరి రాము ఆదూరి అబ్రహం ఉప్పెర సాంబశివారెడ్డి షేక్ సుకుర్ గొల్లపల్లి శ్రీనివాస చారి ఎస్బిఐ రాజశేఖర్ రెడ్డి యరమల సాంబశివారెడ్డి గుర్రాల జనార్దన్ రెడ్డి ఏలూరు దుర్గాప్రసాద్ ఇన్ స్టైల్ రాము మాచర్ల శ్రీనివాసరావు పిల్లి నరసింహా రావు కంచి పోగు ఆదాం ఒట్టే సైదులు కొత్తూరు నరసింహారావు కోలా ప్రసాద్ శాఖమూడి బ్రహ్మయ్య ఆళ్ల ప్రసాద్ ఫైర్ పిచ్చిరెడ్డి జనగాం వెంకన్న లింగాల శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.







**సీకే న్యూస్, వలిగొండ మండల ప్రతినిధి బాలరాజు, సెప్టెంబర్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి రజక సంఘం నాయకులు, మండల ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన వీరవనిత అని కొనియాడారు.
భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆమె నిర్భయంగా పోరాడారని గుర్తు చేశారు.
సామాన్య ప్రజల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.
అణగారిన వర్గాల ఆత్మగౌరవం, హక్కుల కోసం ఐలమ్మ చూపిన తెగువను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గరిసెరావి, మాజీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు జానకి రాములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలిమినేటి సత్యనారాయణ వలిగొండ సర్పంచ్ వెంకట పాపిరెడ్డి జక్కజంగారెడ్డి మైసోలా ప్రవీణ్ వలిగొండ ఉప సర్పంచ్ మల్లా మాధవి మైసోల శంకర్ మైసోలా లక్ష్మీనర్సు మైసోల రామనర్స్ మైసోల్ల సురేష్ మైసోలా మచ్చగిరి పాల్గొన్నారు.
అలాగే రజక సంఘం నాయకులు, సభ్యులు, కులబాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.
జయంతి వేడుకలు ఐలమ్మ పోరాట స్ఫూర్తిని, ఆమె సేవలను స్మరించుకుంటూ ఉత్సాహంగా నిర్వహించారు.

## డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలు దేశానికి చిరస్మరణీయం

బోథ్ మండల కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు



**సికె.న్యూస్.బోథ్** భారత మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త, మహోన్నత ప్రజాసేవకుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి జయంతి సందర్భంగా బోథ్ మండల కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి జీవితం దేశ ప్రజలకు గొప్ప సందేశాన్ని అందిస్తుందని అన్నారు. పదవి శాశ్వతం కాదు దేశానికి ప్రజలకు చేసిన సేవే శాశ్వతం అనే స్ఫూర్తిని ఆయన ప్రజా జీవితం చాటిచెప్పిందన్నారు.ప్రధానమంత్రిగా ఆయన హయాంలో గ్రామీణ పేదలకు ఉపాధి భద్రత కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు+ూా), ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును బలోపేతం చేసిన సమాచార హక్కు చట్టం--2005 (=×) వంటి కీలక కార్యక్రమాలు అమలులోకి వచ్చాయని గుర్తుచేశారు.
ఈ కార్యక్రమంలో బోథ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మేరుగు భోజన్న, ూుహీూ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, ూజజ ూజ సెల్ ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్, బోథ్ మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి అలపాటి అచ్యుత్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎస్.కె. అబుద్, ూూజ సభ్యులు వి. సురేందర్, దీూూ-2 విజయ రాజా రెడ్డి, ూుహీూ డైరెక్టర్ రహీముద్దీన్, వార్డ్ సభ్యుడు సోహెల్, రియాజుదీన్, అలీమ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పెండింగ్ లబ్ధిదారులకు న్యాయం చేయాలి.

- చింతకాని మండలంలో సుమారు 400 మంది ఎదురుచూపులు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతి.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలోని వివిధ గ్రామాల్లో దళిత బంధు పథకం అందని లబ్ధిదారుల వివరాలను సేకరించారు. ఆయా గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులను కలిసి దళిత బంధు మంజూరు కాకపోవడానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పథకానికి అర్హత ఉన్నప్పటికీ ఇప్పటికీ ఆర్థిక సహాయం అందకపోవడంతో పలువురు లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ మండల వ్యాప్తంగా దాదాపు 400 మంది వరకు దళిత బంధు నిధులు అందక పెండింగ్‌లో ఉన్నట్లు లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ విషయంపై మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న దళిత బంధు నిధులను విడుదల చేసి, అర్హులైన ప్రతి లబ్ధిదారు డికి పథకం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మల్లెపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 26.** వలిగొండ మండలం మల్లేపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కుంభం వెంకట పాపి రెడ్డి హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నసిడిపిఓ వెంకటరమణ తల్లులకు పోషణ గురించి అవగాహన కల్పించడం జరిగింది
గర్భిణీ స్త్రీలు మంచి సమతుల ఆహారం తీసుకోవాలని ఐరన్ ఉన్నటువంటి పండ్లు కూరగాయలు పాలు మంచి ఆకుకూరలు రోజు ప్రోటీన్ ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్ భోజనము తీసుకోవాలని సూచించారు ప్రతి గర్భిణీ స్త్రీ కచ్చితంగా ఐరన్ కాల్షియం టాబ్లెట్లు వాడాలని సూచించడం జరిగింది పిల్లల్లో వెయ్యి రోజుల ప్రాముఖ్యత ముర్రుపాల ప్రాముఖ్యత పిల్లల యొక్క అభివృద్ధి మైలురాళ్లు ఐరన్ ఇచ్చి ఫుడ్ గురించి తెలియజేయడం జరిగింది బాలామృతం యొక్క విశిష్టత బాలామృతం ప్లస్ యొక్క విశిష్టత తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మలగమాధవి వెంకటేశం గ్రామ వార్డ్ మెంబర్ యాదలక్ష్మి సుధాకర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ పారిజాత స్కూల్ టీచర్ జయమ్మ గారు హెల్త్ ఏఎన్ఎం శ్రీలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ ఆశాలు గ్రామ తల్లులు హాజరు కావడం జరిగింది.

## మామపై అల్లుడి దాడి.. కేసు నమోదు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని: మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన షేక్ ఉద్దండు సాహెబ్ (61)పై అదే గ్రామానికి చెందిన ఆయన అల్లుడు షేక్ నాగుల్ మీరా, షేక్ సిద్ధా సాహెబ్‌లు శనివారం దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు.
ఈ ఘటన 26-09-2026 ఉదయం 8:30 గంటల సమయంలో చోటుచేసుకుంది. పాత కక్షల నేపథ్యంలో గొడ్డలి, కర్రలతో దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనలో ఉద్దండు సాహెబ్‌కు ఎడమ భుజం మరియు కుడి మణికట్టుపై రక్తగాయాలు అయ్యాయని, చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.
కుటుంబ సభ్యులు, స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. గతంలో కూడా తనను చంపుతామని బెదిరించారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు చింతకాని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గ్రామాభివృద్ధికి సమగ్ర ప్రణాళికలే కీలకం.. వికసిత గ్రామపంచాయతీపై జిల్లాస్థాయి శిక్షణ.




**సి కే న్యూస్ ఖమ్మం.** ఖమ్మం జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వికసిత గ్రామపంచాయతీ ప్రణాళిక, వర్షపు నీటి ప్రవాహ నివారణ ప్రణాళికతో పాటు అక్టోబర్ 2026 నుంచి జూన్ 2027 వరకు గ్రామపంచాయతీల ప్రాధాన్యతా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై శిక్షణ, అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు, ఇంకుడు గుంతలు, వ్యవసాయ కుంటలు, ఊట కుంటలు, జల నిధి, బోర్ రీఛార్జ్ వంటి నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు సంబంధించిన అంశాలను వివరించారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయ పరిధిలోని ఆస్తుల వివరాల నమోదు, తాగునీటి వసతులు, జాబ్ కార్డులు తదితర అంశాలను సమగ్రంగా ప్రణాళికలో పొందుపరచే విధానంపై అవగాహన కల్పించారు. గ్రామ అవసరాలను గుర్తించి అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించుకోవాలని సూచించారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, గ్రామ--మండల స్థాయి వి.బి.జి. రామ్‌జీ సిబ్బంది, జిల్లా స్థాయి అధికారులు, డీపీవోలు, వివిధ హోదాల్లోని ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, ఉపాధి, నీటి సంరక్షణ, మౌలిక వసతులు తదితర అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా సమగ్ర గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని ఈ సందర్భంగా సూచించారు.

# తెలంగాణ రైతులకు మరణ శాసనం రాసింది బీఆర్ఎస్...

- బీఆర్ఎస్ పార్టీ పేరు నేటి నుంచి"భజ్జాతి రాష్ట్ర సమితి"
- రైతుల నీటి వాటాను తాకట్టు పెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమే...
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు సెప్టెంబర్26 (సి న్యూస్ న్యూస్)** తెలంగాణ రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆరోపించారు. తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని, రైతుల నీటి హక్కులను దెబ్బతీసేలా నిర్ణయాలు తీసుకుందని విమర్శించారు. శనివారం పెబ్బేరు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో పూర్తయిన సీసీ బెడ్‌ను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీ బస్సును నడిపారు. ఆ తర్వాత వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించిన రైతు ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తదనంతరం మహిళలకు రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.

### లైటు డివైడర్ చూపించి అభివృద్ధి అంటారా..?

పెబ్బేరుకు వచ్చిన కేటీఆర్ ప్రజల సమస్యలు, అభివృద్ధి పనులను పరిశీలించకుండా చౌరస్తాలో నిలబడి లైటు డివైడర్‌ను చూపి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అభివృద్ధి చేశారని చెప్పడం నవ్వు తెప్పిస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వ్యాఖ్యానించారు. కేవలం లైటు డివైడర్ వంటి పనులు చేయడం మాత్రమే అభివృద్ధి కాదని,గత ప్రభుత్వ హయాంలో పెబ్బేరు అభివృద్ధి పేరుతో చేసిన పనులను సమీక్షించాల్సిన అవసరం ఉందని, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన సమయంలో కేవలం కొన్ని పనులకే పరిమితమై పెబ్బేరును పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర అంశాలపై దృష్టి పెట్టకుండా చేసిన అభివృద్ధిని గొప్పగా చెప్పుకోవడం సిగ్గు చేటు,అబద్ధాలే అజెండాగా,అసత్యాలే ప్రచారంగా చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ పేరు నేటి నుంచి"భజ్జాతి రాష్ట్ర సమితి" గా ప్రజల్లో పేరు మిగిలిపోయిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

### నీటి విడుదలపై రాజకీయాలు చేస్తున్నారు..

పాలమూరు రైతుల ప్రయోజనాల కోసం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో మాట్లాడి నీటిని విడుదల చేయించినా, దీనిపైనా బీఆర్ఎస్ నాయకులు రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. నీటి విడుదలకు సంబంధించిన వాస్తవ పరిస్థితులు తెలిసినా, ముందుగానే ధర్నాలు చేస్తామని ప్రకటించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని విమర్శించారు. నీటి లభ్యత పెరిగిన అనంతరం నిబంధనల ప్రకారం మోటార్లను ప్రారంభించే ప్రక్రియ చేపట్టామని, ఎల్లూరు, సింగోటం,జొన్నలబొగుడ, గుడిపల్లి తదితర ప్రాంతాల్లో నీటిని నింపే చర్యలు చేపట్టామని తెలిపారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో బీఆర్ఎస్ నాయకులు చెబుతున్న లెక్కలపై ఎమ్మెల్యే ప్రశ్నలు సంధించారు. గతంలో రూ.32 వేల కోట్ల అంచనాలతో టెండర్లు పిలిచి రూ.27 వేల కోట్లు ఖర్చు చేశామని, ప్రాజెక్టు 90 శాతం పూర్తయిందని చెబుతున్నారని అన్నారు. అయితే 2022లో అదే ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.53 వేల కోట్లు అవసరమవుతాయని కేంద్రానికి లేఖ రాసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమగ్రంగా సమీక్షించగా ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.84 వేల కోట్లకు పెరిగిందని తెలిపారు. రూ.32 వేల కోట్లా, రూ.53 వేల కోట్లా, రూ.84 వేల కోట్లా---ఏ అంచనా ప్రకారం 90 శాతం పనులు పూర్తయ్యాయో బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.

### దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి...

తాము చెప్పే లెక్కలపై బీఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సవాల్ చేశారు. అన్ని పత్రాలు, లెక్కలతో చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తరపున చర్చకు రావాలని పిలుపునిచ్చినా బీఆర్ఎస్ నాయకులు చర్చకు రాకుండా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

### రైతులు విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలి

ప్రస్తుత పరిస్థితులను రైతులు, ప్రజలు అర్థం చేసుకుని విద్యుత్‌ను ఆదా చేయాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని ఎమ్మెల్యే కోరారు. అందరూ సహకరిస్తే అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించారు. సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, పోడు భూములకు పట్టాలు, మహిళలకు వడ్డీలేని రుణాలు తదితర పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరారు.







# ఎన్‌జీవోస్ కాలనీలో వినాయక శోభాయాత్ర: వెళ్లి మళ్లీ రా గణపయ్య,

**?సెప్టెంబర్ 26 (సీ కే న్యూస్ చెగుంట:** చేగుంట మండల కేంద్రంలోని 14వ వార్డు ఎన్‌జీవోస్ కాలనీలో నవరాత్రులు విశేష పూజలు అందుకున్న వినాయకుడి నిమజ్జన శోభాయాత్ర శనివారం రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామివారి సన్నిధిలో లోక కల్యాణార్థం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని, అన్నదాన కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించిన అనంతరం, చివరి రోజు ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించి గణనాథుడిని గంగమ్మ ఒడికి సాగనంపేందుకు ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో శోభాయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా 14వ వార్డు సభ్యులు ఆకుల సుఖేందర్ మాట్లాడుతూ.. కాలనీ ప్రజలంతా ఐక్యమత్యంతో ఉత్సవాలను విజయవంతం చేశారని కొనియాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ ఆత్మగౌరవ ధిక్కార స్వరం.. తెలంగాణ సోయికి నిలువెత్తు నిదర్శనం.. చాకలి ఐలమ్మ...

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, బహుజన ఆత్మ గౌరవ ప్రతీక, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు.. అనంతరం,చాకలి ఐలమ్మ కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు....
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....
నాటి రాచరిక పాలనలో,తెలంగాణ రైతాంగ న్యాయమైన హక్కులకోసం, ధిక్కార స్వరం వినిపించిన ధీర వనిత,అణచివేతకు గురవుతున్న సబ్బండ కులాల ఆత్మగౌరవ ప్రతీక, ఐలమ్మ అని కొనియాడారు. నాటి భూస్వాములను ఎదురించి ధిక్కార స్ఫూర్తినీ,నాటి చట్టాల పరిధిలో న్యాయస్థానంలోనూ పోరాడి గెలిచి ప్రజాస్వామిక స్ఫూర్తినీ,ప్రదర్శించిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. శాంతియుత పంథాలో కేసీఆర్ గారు ప్రారంభించిన మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో, ఐలమ్మ అందించిన స్ఫూర్తి ఇమిడి వున్నదని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు చాటేందుకు నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, వారి జయంతిని అధికారింకగా నిర్వహించే సాంప్రదాయాన్ని నెలకొల్పిందని అన్నారు.....
ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా,నాటి బిఆర్ఎస్ పదేండ్ల ప్రగతి ప్రస్థానంలో, మహిళలు శిశు సంక్షేమం, రైతాంగం సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అనేక వినూత్నపథకాలను అమలు చేశామన్నారు. అదే దిశగా, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన పాలనా పద్ధతులను మొదటి పాలనా ప్రాధాన్యతలుగా, చిత్త శుద్ధితో అమలు చేయడం ద్వారా మాత్రమే, చాకలి ఐలమ్మ గారికి మనం నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని స్పష్టం చేశారు...
ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి,అల్లపాడు ప్రతాప్,మోనేష్ మరోజు,వెంకటేష్ నాయుడు,రాజారెడ్డి,సి.కె.రంగన్న, చక్రిధర్ రెడ్డి,లక్ష్మారెడ్డి,శేఖర్ నాయుడు,డ్యామ్ శ్రీను,రమేష్,చంద్రశేఖర్, రాముడు, మల్లికార్జున్,మహేందర్, రామంజి, శ్రీను,మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.....